క్లుప్తంగా

పత్రికా స్వేచ్ఛను కాపాడండి



ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న విలేకరులు

పెనుకొండ రూరల్: పత్రికా స్వేచ్ఛను కాపాడాలని పెనుకొండ నియోజకవర్గంలోని విలేకరులు ఆర్డీఓ ఆనంద్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రమిచ్చారు. సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి నివాసంలోకి పోలీసులు అక్రమంగా ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో విలేకరులు జాకీర్, గోవిందు, బాబావలి, మధుసుదన్‌రెడ్డి, వాసు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులకు భయపడేదిలేదు



వర్రా రవీంద్రారెడ్డిని కలిసిన నాయకులు

మడకశిరరూరల్: 'కూటమి ప్రభుత్వం కక్ష సాధింపుతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తోంది. అయినా భయపడేది లేదు. చట్ట ప్రకారం ఎదుర్కొంటాం' అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు వైసీ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రారెడ్డిపై మడకశిర స్టేషన్‌లో కేసు నమోదైంది. దీంతో ఆయన లీగల్ సెల్ న్యాయవాదితో కలిసి శుక్రవారం మడకశిర కోర్టుకు హాజయ్యారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ అధ్యక్షుడు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. నాయకులు నాగభూషణ రెడ్డి, నరేష్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో క్యాండిల్ ర్యాలీ



క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి సవిత

పెనుకొండ: యుద్ధంలో వీరమరణం పొందిన మురళీనాయక్‌కు నివాళులర్పిస్తూ మంత్రి సవిత ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎన్‌టీఆర్ సర్కిల్ నుంచి తెలుగుతల్లి సర్కిల్ వరకూ ర్యాలీ జరిగింది. మంత్రి సవిత మాట్లాడుతూ మురళీనాయక్ మృతి బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

మడకశిరరూరల్: మండల పరిధిలోని బేగార్లపల్లి క్రాస్‌లో కుంచిటిగ వక్కలిక సముదాయ కల్యాణ మంటపం నిర్మాణాపు పనులను శుక్రవారం వక్కలిగ సంఘం అధ్యక్షుడు అనంతరాజు, సభ్యులు, కులపెద్దలు పరిశీలించారు. అనంతరం కల్యాణ మంటపం తొలి తలుపు ఏర్పాటుకు అర్చకులతో పూజలు చేయించారు. వక్కలిగ కులస్తుల సహకారంతో ఈ కల్యాణ మంటప భవన నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు చౌడప్ప, రంగనాథ్, ఎల్‌ఐసీ రాజు, కాంతరాజు, నర్సేగౌడ్, నారాయణగౌడ్, రాజన్న, మూర్తి, నర్సేగౌడ్,చిన్న మల్లప్ప, భరత్, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జేఏసీ చైర్మన్‌కు స్వాగతం



బొప్పరాజు వెంకటేశ్వర్లుకు స్వాగతం పలుకుతున్న జిల్లా కమిటీ నాయకులు

హిందూపురం: ఏపీ జేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లును జిల్లా కమిటీ నాయకులు కలిశారు. అనంతపురం జిల్లాలో జరుగుతున్న సర్వ సభ్య సమావేశానికి హాజరయ్యేందుకు బెంగళూరు నుంచి అనంతపురం వెళ్తున్న సమయంలో శుక్రవారం బాగేపల్లి టోల్‌గేట్ వద్ద ఆయనకు స్వాగతం పలికారు. జిల్లా చైర్మన్ ఎస్‌హెచ్ఎం మైనుద్దీన్, మహిళా విభాగం చైర్‌పర్సన్ విజయలక్ష్మి, ఏపీఆర్ఎస్ఏ జిల్లా వైస్ చైర్మన్ గిరిధర్, కార్యదర్శులు చంద్రశేఖర్, రొళ్ల ఇన్‌చార్జి తహసీల్దార్ షేక్‌షావలి, అమరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యం పెంపునకు కృషి

మడకశిరరూరల్: విద్యార్థులు, బాలికలకు వేసవి సెలవు సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిశోరి వికాసం కార్యక్రమాన్ని పంచాయతీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు సీడీపీఓ నాగమల్లేశ్వరి తెలిపారు. శుక్రవారం గుండుమల అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాసం కార్యక్రమం నిర్వహించి లైంగిక విద్యతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సీడీపీఓ మాట్లాడుతూ జూన్ 10 వరకూ వేసవి శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లీలావతి, మాజీ సర్పంచ్ చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానం .. వినోదం



- గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలు
- ఎంతో ఉపయోగపడుతున్నాయంటున్న విద్యార్థులు



హిందూపురం గ్రంథాలయంలో చిత్రలేఖనంలో మెలకువలు నేర్పిస్తున్న దృశ్యం

రొద్దం/హిందూపురం టౌన్: గ్రంథాలయాలు ప్రత్యేక వేసవి శిక్షణ శిబిరాల ద్వారా విద్యార్థులకు విజ్ఞానాన్ని అందిస్తున్నాయి. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతో దోహదపడుతున్నాయి. పుస్తక పఠనంపై ఆసక్తి కల్పించేందుకు అన్ని గ్రంథాలయాల్లో ఇప్పటికే శిక్షణ శిబిరాలు ప్రారంభమయ్యాయి. జూన్ 6 వరకూ కొనసాగనున్నాయి. రోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ తరగతులు నిర్వహిస్తున్నారు.

వివిధ అంశాల్లో ప్రత్యేక శిక్షణ

గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో విజ్ఞానం, వినోదం, సంగీతం, నృత్యం, ఆంగ్ల భాష, భావవ్యక్తీకరణ తదితర అంశాలలో పట్టు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు. పిల్లలకు ఆసక్తి కలిగించే పలు పుస్తకాలు అందుబాటులో ఉంచారు. బాల సాహిత్యం, దేశ నాయకుల జీవిత చరిత్రలు, దేశభక్తి పెంపొందించే పుస్తకాలు చదవడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ శిబిరానికి రాగానే నచ్చిన పుస్తకాన్ని చదివిన తరువాత మిగిలిన తరగతులు ప్రారంభిస్తున్నారు. స్టోరీ టెల్లింగ్ (ఆకట్టుకునేలా కథలు చెప్పడం) నీతి కథలు, మానవీయ ప్రవర్తన, ఎదుట వ్యక్తిని ఆకట్టుకునేలా కథలు చెప్పడం తదిరత అంశాల్లో శిక్షణ ఇస్తున్నారు. చిత్రలేఖనం, పేపర్ క్రాఫ్ట్, పాటలు పాడటం, నృత్యం తదితర అంశాల్లో నిపుణులైన ఉపాధ్యాయులు, రీసోర్స్ పర్సన్లను ఏర్పాటు చేసి తరగతులు చెప్పిస్తున్నారు. శిబిరానికి హాజరైన విద్యార్థులకు బహుమతులు, బిస్కెట్లు, అరటి పండ్లు అందిస్తూ ఉత్సాహపరుస్తున్నారు.



రొద్దం గ్రంథాలయంలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

బొమ్మలు వేస్తున్నా ..



చిత్రలేఖనంపై ఆసక్తితో గ్రంథాలయంలో ఇస్తున్న శిక్షణకు వెళ్తున్నాను. వివిధ రకాల బొమ్మలు వేయడం నేర్చుకుంటున్నాను. పేపర్‌తో పలు రకాల ఆకృతులు తయారు చేస్తున్నారు. ఇంగ్లిష్, సైన్స్ తదితర అంశాలను వివరిస్తున్నారు. ఇవి భవిష్యత్‌లో నాకు ఎంతగానో ఉపయోపడతాయి.

– మోహిత, 6వ తరగతి రొద్దం

కథలంటే ఇష్టం



నాకు కథలంటే చాలా ఇష్టం. గ్రంథాలయంలోని శిక్షణ తరగతుల్లో ఎంతో ఆసక్తి కలిగించే కథలు చెబుతున్నారు. కాగితాలతో బొమ్మలు, డ్రాయింగ్ నేర్పుతున్నారు. సులభంగా బొమ్మలు ఎలా గియాలో చెబుతున్నారు. ఇలాంటి మెలకువలు తెలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది.

– భరద్వాజ, 6వ తరగతి, రొద్దం

ఆంగ్లం నేర్చుకుంటున్నా..



వేసవి సెలవుల్లో సమయాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుంటున్నా. గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరంలో ఇంగ్లిష్‌ను మరింతగా మెరుగుపరుచుకుంటున్నా. ఇక్కడ చక్కగా నేర్పుతున్నారు. అలాగే డ్రాయింగ్‌ను సులభంగా వేయడం కూడా నేర్చుకున్నా. ఈ శిబిరం నాకు ఎంతో ఉపయోగపడుతోంది. – ప్రణీతశ్రీ , 8వ తరగతి, హిందూపురం

నీతి కథలు చెబుతున్నారు



గ్రంథాలయంలో నీతి కథలు చెబుతున్నారు. మంచి కథల పుస్తకాలు చదివిస్తున్నారు. శిక్షణ తరగతులు ఆసక్తికరంగా ఉన్నాయి. నాతో మాట్లాడిస్తున్నారు. అందువల్ల స్టేజ్ ఫియర్ పోతోంది. ఈ వేసవి తరగతులను సద్వినియోగం చేసుకుంటా.

– ధన్వి, 5వ తరగతి, హిందూపురం

ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం



వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్‌కు స్వాగతం పలుతున్న మహిళలు



కంబాలపల్లి నూతన కమిటీ సభ్యులతో మాజీ మంత్రి ఉషశ్రీచరణ్

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్

పెనుకొండ రూరల్: ప్రతి కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నాగలూరు, బండపల్లి గ్రామాల్లో 'కాఫీ విత్ వైఎస్సార్‌సీపీ' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఉషశ్రీచరణ్‌కు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడపా తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం వస్తుందన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర, సర్పంచ్ సునందమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు రత్నమ్మ, పట్టణ, మండల కన్వీనర్లు నరసింహులు, సుధాకర్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్లు బాబు, శ్రీకాంత్‌రెడ్డి, వైశాలి జయశంకర్‌రెడ్డి, నాయకులు కొండల రాయుడు, చెన్నకేశవులు, నారాయణస్వామి, పిట్టా బాబు, తదితురులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీలే పార్టీకి కీలకం

రొద్దం: గ్రామ కమిటీలే పార్టీకి కీలకమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ అన్నారు. మండల పరిధిలోని కంబాలపల్లిలో శుక్రవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులతో సమావేశమైన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికై న కమిటీ సభ్యులు పార్టీ బలోపేతానికి కలసికట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, ముఖ్య నాయకులు ఎస్ నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, సి.నారాయణరెడ్డి పాల్గొన్నారు.

31న ఉచిత సామూహిక వివాహాలు



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శంకరనారాయణ

పెనుకొండ రూరల్: ఈ నెల 31వ తేదీన జరిగే ఉచిత సామూహిక వివాహాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గీత, రామ్మోహన్ దంపతులు తెలిపారు. పెనుకొండ పరిధిలోని పావగడ రహదారిలో నూతనంగా నిర్మించిన కల్యాణ మండపంలో 31న ఉచిత సామూహిక వివాహాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ చేతుల మీదుగా పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈనెల 25లోపు సామూహిక వివాహాలకు పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. అనంతరం మాజీ మంత్రి, పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు శంకర నారాయణ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా నిర్వహించే సామూహిక వివాహ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలనా సూచించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫరుక్, కౌన్సిలర్లు తయూబ్, సద్దాం, బి.నారాయణరెడ్డి, ఎం నారాయణరెడ్డి, మారుతీ రెడ్డి, రొద్దం సర్పంచ్ రూపా పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి నియామకాలకు దరఖాస్తుల ఆహ్వానం

హిందూపురం: పట్టణంలోని పలు ఆలయాల అభివృద్ధికి పలు ఆలయాల ధర్మకర్తల మండలి నియామకాలకు ఎండోమెంట్ ఇన్‌చార్జి కమిషనర్ రామచంద్రామోహన్ ఆదేశాలతో నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా దేవదాయశాఖ అధికారి బి.నరసింహరాజు తెలియజేశారు. హిందూపురంలోని పేట వెంకటరమణస్వామి దేవస్థానం, సూగురు ఆంజనేయస్వామి ఆలయం, వేణుగోపాలస్వామి ఆలయం, గుడ్డం రంగనాథస్వామి ఆలయాలకు నూతన ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్‌ను విడుదల చేశామన్నారు. ధర్మకర్తల మండలి నియామకానికి కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆసక్తి కలిగినవారు 20 రోజుల్లోపు దరఖాస్తులను భర్తీ చేసి జిల్లా దేవదాయశాఖ అధికారి ఆఫీసులో అందజేయాలని సూచించారు. హిందూపురం ప్రముఖ ఆలయాలతో పాటు ధర్మవరంలోని పాండురంగ స్వామి ఆలయం, లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయం, దుర్గమ్మ ఆలయం, నల్లచెరువులోని పాలపడిదెన్నె ఆంజనేయస్వామి ఆలయం, అమరాపురం హేమవతిలోని సిద్ధేశ్వరస్వామి ఆలయ కమిటీలకు కూడా నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట



పూజల్లో పాల్గొన్న జెడ్పీటీసీ అనంతరాజు, తదితరులు

అమరాపురం: మండల పరిధిలోని నడులుడం గ్రామంలో శుక్రవారం ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠాపన, కలశ స్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. రొళ్ల జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, భక్తులు పాల్గొన్నారు.

రాయితీపై దాణా పంపిణీ

హిందూపురం: పశు సంవర్ధక శాఖ రైతు సేవ కేంద్రాల్లో 50 శాతం రాయితీతో పశువులకు సమీకృత దాణా అందిస్తున్నట్లు పశు వైద్యాధికారి షేక్ అబ్దుల్ రహీం తెలిపారు. హిందూపురం మండలం బేవినాహళ్లి గ్రామ రైతు సేవ కేంద్రంలో సమీకృత దాణ కిలో రూ.22.11 పైసలకు ఖరీదు చేసి పాడి రైతుకు రాయితీపై కేవలం రూ.11.10 పైసలకు సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. 90 రోజులకు 450 కిలోల వరకూ పంపిణీ చేస్తామన్నారు.

నరకానికి దారి



గుంతలతో పాటు కంకర తేలిన వీరాపురం - అమరాపురం రోడ్డు

అమరాపురం: మండల పరిధిలోని వీరాపురం గ్రామం నుంచి అమరాపురం వరకూ ఉన్న రోడ్డు కంకరతేలి అధ్వానంగా మారింది. దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు సరిగాలేకపోవడంతో తరచూ ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. కేవలం వీరాపురం గ్రామస్తులేకాకుండా వలస, వీ.అగ్రహరం, విరూపసముద్రం గ్రామాలతో పాటు తోటల వద్దకు వెళ్లే రైతులు ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే నరకం అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వలస గేట్ నుంచి వీరాపురం మీదుగా అమరాపురం వరకూ ఉన్న రోడ్డును మరమ్మతు చేయించాలని కోరుతున్నారు.

తగ్గుముఖం పట్టిన అతిసార

రొళ్ల: మండల పరిధిలోని జీజీహట్టి గ్రామంలో అతిసార తగ్గుముఖం పట్టింది. గత ఆరు రోజులుగా (వాంతులు, వీరేచనాలు) అతిసార పట్టి పీడిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అమూల్య (11) అతిసారతో మృతి చెందింది. అలాగే 35 మందికిపైగా అతిసార సోకి అస్వస్థతకు గురయ్యారు. అదే విధంగా శుక్రవారం కూడా వైద్య ఆరోగ్య సిబ్బంది జీజీ హట్టి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య చికిత్సలు అందించారు. అయితే కొత్తగా శివమ్మ, అమృతవల్లి అతిసారం బారిన పడ్డారు. అమృతవల్లి మధుగిరి, శివమ్మ రొళ్ల సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు. వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ వైద్యధికారిణి మంజువాణి, తహసీల్దార్ షేక్షావలి, ఎంపీడీఓ రామారావు, కార్యదర్శి శ్రీనాథ్, వైద్య , రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీర జవాన్ మురళీనాయక్‌కు ఘన నివాళి

చిలమత్తూరు: పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన మురళీనాయక్‌కు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మురళీ మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశ చరిత్ర పుటల్లో ఆయన నిలిచిపోతారని, వారి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందన్నారు. వీర జవాన్ మురళీనాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

మడకశిరరూరల్: మురళీనాయక్ యుద్ధంలో వీరమరణం పొందడం చాలా బాధకరమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీనాయక్ కుటుంబానికి దేశం అండగా నిలిచి ఆత్మస్థైర్యం అందించాలన్నారు.

ఆర్థికసాయం

గోరంట్ల: వీరజవాన్ మురళీనాయక్ కుటుంబ సభ్యులకు అనంతపురం విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవిశంకర్ రూ.20 వేలు ఆర్థికసాయం చేశారు. కల్లితండాకు వెళ్లి మురళి తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

లేపాక్షి: మండలంలోని 33/11 కేవీ శిరివరం ఫీడర్‌లైన్‌లో మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెంకటేశులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఫీడర్‌లోని శిరివరం, కోడిపల్లి, తిరుమలదేవరపల్లి, గోపిందేవరపల్లి, గౌరిగానిపల్లి, విబూదిపల్లి, మానేపల్లి, నాగేపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అడవుల పరిరక్షణకు ఉపాధి కూలీలు

పెనుకొండ: అడవుల పరిరక్షణ, అడవుల పెంపకానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలను వినియోగించుకోవచ్చని సాహితీ గగన్‌మహల్ ట్రస్ట్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ ప్రశాంత్‌రాజ్‌గోపాల్ నుంచి లేఖ అందినట్లు పేర్కొన్నారు. ఇటీవల రాయలసీమలో వేసవిలో అడవులను ఇష్టారాజ్యంగా కాల్చివేయడంపై కేంద్ర, రాష్ట్రస్థాయి అధికారులకు, మంత్రులకు ప్రతాపరెడ్డి లేఖ రాశారు. రాయలసీమలోని అటవీ ప్రాంతాన్ని గ్రీన్ ఇండియా మిషన్ కిందకు తెచ్చారన్నారు. అడవుల పరిరక్షణ, మొక్కలు, పచ్చదనం పెంపకానికి ఉపాధి హామీ కూలీలను వినియోగించుకోవాలని లేఖలో తెలియజేశారన్నారు.



ఉష్ణోగ్రత సమాచారం

హిందూపురం	36.0
పెనుకొండ	38.0
మడకశిర	36.0

వైఎస్సార్‌సీపీ నాయకుడికి పరామర్శ



శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని పరామర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

లేపాక్షి: వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక పరామర్శించారు. శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకుని శుక్రవారం ఆయన ఇంటికెళ్లి ఆరోగ్యం బాగా చూసుకోవాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. లేపాక్షి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నిస్సార్ అహ్మద్, వైస్ ఎంపీపీ అంజనరెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు మహేష్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి శివశంకరరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు రామాంజనేయులు, కౌన్సిలర్ చంద్రశేఖరరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు బషీర్, మాజీ ఎంపీటీసీ చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రారంభోత్సవం



హోమం చేస్తున్న అర్చకులు

పావగడ: పావగడ తాలూకాలోని క్యాతగాన చెర్లు గ్రామంలో శుక్రవారం ప్రసన్నాంజనేయస్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ ప్రాంగణంలో హోమాలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛకు ముప్పు

మడకశిరరూరల్: సాక్షి దినపత్రిక ఎడిటర్ ఆర్ ధనుంజయరెడ్డి నివాసంలోకి పోలీసులు చట్ట విరుద్ధంగా చొరబడి సోదాలు చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగారెడ్డి విమర్శించారు. ప్రభుత్వంతో పాటు పోలీసులకు ఏదైనా సమాచారం కావాలంటే ఏవైనా ఫిర్యాదులు ఉంటే చట్టబద్ధంగా న్యాయస్థానం అనుమతి, లేకపోతే సెర్చ్ వారంట్‌తో వెళ్లి సోదాలు చేయాలన్నారు. నిబంధనలను పాటించకుండా చట్ట విరుద్ధంగా దౌర్జన్యంగా ఎడిటర్ ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం అప్రజాస్వామికమన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే ప్రభుత్వ చర్యలను అందరూ ఖండించాలన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఈ విషయంలో జోక్యం చేసుకొని పత్రిక స్వేచ్ఛను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ఏఐఎస్ఏ కమిటీ ఎన్నిక

హిందూపురం టౌన్: పట్టణంలోని బాలయేసు కళాశాలలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ హిందూపురం నియోజకవర్గ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు రొద్దం శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నిక చేశారు. నియోజకవర్గ కన్వీనర్‌గా వెంకటేష్, అలాగే తొమ్మిది మంది సభ్యులతో కమిటీను ఏర్పాటు చేశారు.

లేబర్ కోడ్ రద్దు చేయండి

పెనుకొండ: మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో లేబర్ కోడ్‌ను రద్దు చేయాలని నగర పంచాయతీ కార్యాలయంలో ఆర్‌ఐ. దినేశ్‌కు కార్మికులు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈనెల 20న దేశ వ్యాప్త సమ్మె సందర్భంగా సమ్మె నోటీసు అందిస్తున్నామన్నారు. నాయకులు బాబావలి, నాగరాజు, మహబూబ్‌బాషా, నరసింహ, ఆనంద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన

రొద్దం: మండల పరిధిలోని కందుకూర్లపల్లిలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శుక్రవారం పెద్ద ఆంజనేయస్వామి నూతన రాతి విగ్రహాన్ని ఘనంగా ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్, మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు మాలగుండ్ల శంకరనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రొద్దం సర్పంచ్ రూప, మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, నాయకులు అక్కులప్ప, సి.నారాయణరెడ్డి, కలిపి శ్రీనివాసులు, బి.నారాయణరెడ్డి, ఎన్.నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నరేంద్రరెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, మారుతీ రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.